## క్లుప్తంగా

### నేటి నుంచే నామినేషన్‌లు

కందుకూరు: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ నేటి నుంచి మొదలుకానుంది. నేటి ప్రారంభం కానున్న నామినేషన్‌లను స్వీకరించేందుకు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అయిన సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఇప్పటికే ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు ఇవ్వడంతో, నామినేషన్ వేసే విధానంపై అభ్యర్థులు, రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పించారు. నామినేషన్ పత్రాలతో పాటు దాఖలు చేయాల్సిన అఫిడవిట్లు, ఆస్తుల వివరాలు, ఫీజు చెల్లింపు వంటివి అభ్యర్థులకు సూచించారు. నామినేషన్‌ల సందర్భంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీ బల ప్రదర్శన, జనసమీకరణ చేపట్టే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పోలీస్‌శాఖ తరఫున పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.నామినేషన్ ప్రక్రియ మొత్తం పరిశీలించేందుకు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక విభాగాలను, అధికారులను ఏర్పాట్లు చేశారు.

### లింగాకర్షక బుట్టలతో తెగుళ్లు నివారణ

గుడ్లూరు: పూతదశలో ఉన్న పత్తి పొలాల్లో తెగుళ్ల నివారణకు లింగాకర్ష బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి.ప్రసాద్‌బాబు అన్నారు. చెంచురెడ్డిపాలెం, రాళ్లపాడు గ్రామాల్లో సాగులో ఉన్న పత్తి పంటను ఆయన బుధవారం పరిశీలించారు. కొన్ని చోట్ల పత్తి మొక్కలు ఎండిపోయి ఉండడాన్ని గుర్తించారు. ఫ్యూజేరియం ఎండుతెగులు వల్ల పత్తి మొక్కలు ఎండిపోయి చనిపోయినట్లు తెలిపారు. దీని నివారణకు కాప్ ఆక్సీక్లోరైడ్ మందును లీటరు నీటికి 3 గ్రాములు కలిపి మొక్కల మొదళ్లలో పోయాలని సూచించారు. పూతదశలో ఉన్న పత్తి పంటలో ఎకరాకు 10 లింగాకర్షక బుట్టలు పెట్టుకోవాలన్నారు. రసం పీల్చే పురుగుల నివారణకు ఎకరాకు 20 చొప్పున పసుపు, నీలం రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమగ్రసస్యరక్షణ ఎరువుల యాజమాన్యంపై రైతులకు ఆయన అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారి రవికుమార్ ఉన్నారు.

### ఘనంగా ఉద్యాన కళాశాల వార్షికోత్సవం

కందుకూరు: ఓగూరు వద్ద ఉన్న డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన కళాశాల ద్వితీయ వార్షికోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం ఉపకులపతి టి.జనకీరామ్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. ఉద్యాన కోర్సులు పూర్తి చేసుకున్న వారికి మంచి భవిష్యత్ ఉంటుందని, ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. వార్షిక ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, ప్రశంస పత్రాలను అందించారు. క్రీడాంశాల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల అసోసియేట్ డీన్ యస్‌యస్ విజయపద్మ, కదిరిబాబూరావు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వీరన్న గౌడ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


భైరవకోనలో అర్చకుల వేద ఆశీర్వచనంలో డాక్టర్ దద్దాల, చింతలచెరువు, వైఎం ప్రసాద్‌రెడ్డి, నేతలు


శీలంవారిపల్లెలో సీతారాముల కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కదిరి కుటుంబ సభ్యులు


స్వామివారి కళ్యాణోత్సవంలో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి దంపతులు

# కల్యాణ వైభోగమే..!

- కనులపండువగా సీతారాముల కళ్యాణం
- ఉత్సాహంగా గ్రామోత్సవం
- భారీగా హాజరైన భక్తజనం


బోయమడుగుల పూజల్లో డాక్టర్ దద్దాల, చింతలచెరువు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ


వెంగపల్లిలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


పామూరులో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు


ఆలయంలో కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు


సింగరాయకొండలో కళ్యాణోత్సవం జరుగుతున్న దృశ్యం


మర్రిపూడిలో చలువ పందిళ్లు వేసిన దృశ్యం

కనిగిరి రూరల్: శ్రీరామ నవమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. స్థానిక రామాలయం వద్ద, కొత్తపేటలోని కోదండ రామస్వామి ఆలయం వద్ద జరిగిన సీతారాముల కల్యాణోత్సవాలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే హనుమాన్ జన సంఘం వద్ద, కొత్తూరు, శంఖవరంలలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు చేశారు. కోదండరామ స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి దంపతులు పాల్గొని పూజలు చేశారు. పట్టణంలోని పలు ఆలయాల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, పి అరుణోదర్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అన్నదానాన్ని చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. ఆలయ కమిటీ నాయకులు వాగిచెర్ల వెంకటేశ్వర్లు, చిన రామిరెడ్డి, వీవీఆర్ మనోహర్‌రావు, తాళ్లూరి రమణయ్య, బత్తు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పామూరు: శ్రీరామ నవమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాచూరివారివీధి, సీఎస్‌పురంరోడ్డు, ఆకులవీధిలోని కోదండరామ స్వామి దేవస్థానాలతో పాటు మండలంలోని గోపాలపురం, తూర్పు కట్టకిందపల్లె, బొట్లగూడూరు, తూర్పు కోడిగుడ్లపాడు, బలిజపాలెం గ్రామాల్లో అర్చకులు వేదమంత్రాలతో సీతారాముల మూలవిగ్రహ మూర్తులకు ప్రత్యేకపూజలు చేశారు. రుత్వికులు వేదమంత్రాలతో స్వామి శాంతికల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కల్యాణానంతరం ఉత్సవమూర్తుల గ్రామోత్సవం వైభవంగా సాగింది.

హనుమంతునిపాడు: మండలంలో సీతా రాముల కల్యాణ మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. గాయంవారిపల్లి, వేములపాడు, సీతారాంపురం, హాజీపురం, వెంగపల్లి, నందనవనం, తిమ్మారెడ్డిపల్లి, గొల్లపల్లి, లింగంగుంట్ల గ్రామాల్లో కల్యాణం కనులపండువగా సాగింది. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీలు గాయం బలరామిరెడ్డి, గాయం ఈశ్వరమ్మ, పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం, పుణ్యక్షేత్రం భైరవకోనలో జరిగిన పూజల్లో బుధవారం వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, కనిగిరి నియోజకవర్గ పరిశీలకుడు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పీడీసీసీబి చైర్మన్ వై.ఎం.ప్రసాద్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు త్రిముఖదుర్గాదేవి, భైరవేశ్వరుడు, కాలభైరవ ఆలయాల్లో పూజలు చేశారు. మండలంలోని బోయమడుగుల కోదండరామ స్వామి ఆలయంలో కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, పామూరు గంగసాని హుసేన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్.రాధాకృష్ణారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, మేకల బాలు, బొట్లా చిరంజీవి, బసివి చంద్రశేఖర్, పులి చంద్రశేఖర్, తోట అశోక్, సోడా రవిచంద్రారెడ్డి, వై.ప్రవీణ్‌కుమార్, మిత్తికాల గురవయ్య, చల్లా రాఘవులు, మిరియం వెంకటేశ్వర్లు, సంగిశెట్టి వాసు, బత్తుల కొండయ్య, దేవరాజు, మన్నేపల్లి పెద్దన్న, దుద్దుకూరి శ్రీను, కాకు నాగేశ్వరరావు, రేగులగడ్డ నాగరాజు, అద్దంకి రమణయ్య, పలువురు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): శ్రీరామనవమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. శీలంవారిపల్లెలోని రామాలయంలో అర్చకులు సీతా, రాముల ఉత్సవమూర్తులకు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో శాంతి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివార్లకు కదిరి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణానంతరం స్వామివార్ల గ్రామోత్సవం మేళతాళాల నడుమ వైభవంగా నిర్వహించారు. పూజల్లో కదిరి ప్రకాశ్‌రావు, కదిరి పార్థసారది, పీడీసీసీబీ చైర్మన్ వై.ఎం.ప్రసాద్‌రెడ్డి, న్యాయవాది సానికొమ్ము శ్రీనివాసులురెడ్డి, ముత్యాల సుధాకర్ రెడ్డి, ఇరగని చలపతిరావు, కల్లూరి రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, కందుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీసీపల్లి: మండలంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామాలయాల్లో కల్యాణోత్సవాలను కనులపండువగా నిర్వహించారు. స్థానిక గోపవరపువారిపల్లి రామాలయంలో గోపవరపు రోహిత్ రెడ్డి ఇంటి సభ్యులు, సగిలి మాల్యాద్రి రెడ్డి కుటుంబసభ్యులు కల్యాణం నిర్వహించి మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం గోపవరపు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు**

సింగరాయకొండ (మర్రిపూడి): మండలంలోని పలు ఆలయాల్లో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ షిరిడీ సాయి మందిర్‌లో ఆలయ నిర్వాహకులు కొల్లూరి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో సీతారాముల వారి కళ్యాణోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. సాయంత్రం గీతామందిరం నుంచి సాయిబాబా గుడి వరకు గంధోత్సవం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డు లోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో శ్రీ రాములవారి కళ్యాణోత్సవం కన్నుల పండుగా జరిగింది. సాయంత్రం స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారికి తులాభారం వేశారు. వడ్డెపాలెం, కలికవాయ, పాకల, బింగినపల్లి, ఊళ్లపాలెం, శానంపూడి, పాతసింగరాయకొండ లోని పలు ఆలయాల్లో స్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జరుగుమల్లి: శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం మండల పరిధి లోని పలు గ్రామాలలో బుధవారం వైభవంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. జరుగుమల్లి లోని దాసరిపాలెంలో పూజలు జరిగాయి.

కొండపి (మర్రిపూడి): మండలంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామాలయాల్లో కళ్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబ్ చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కొండపిలో అన్నదానం చేశారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలో శ్రీరామనవమి వేడుకలు కన్నులపండుగా నిర్వహించారు. జమ్ములపాలెంలోని రామాలయంలో అర్చకులు మూర్తి, టంగుటూరులోని కోదండరామస్వామి ఆలయం, పొందూరులోని సీతా రామచంద్ర స్వామి ఆలయాలల్లో స్వామివారి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ దాతలు స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి వడపప్పు, పానకం, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. వల్లూరులోని వల్లూరమ్మ ఆలయంలో ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, ఉమా శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలంలోని చిలంకూరు, గుండ్లసముద్రం, మర్రిపూడి, గంగపాలెం తదితర గ్రామాల్లో బుధవారం శ్రీరామనవమి పండగను వేడుకగా జరుపుకున్నారు. పలు దేవాలయాలను మామిడి తోరణాలతో అలంకరించారు. అర్చకులు సీతారామ, లక్ష్మణ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. శ్రీరామ నవమి పండగను పురస్కరించుకుని మహిళలు తలంటుస్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి స్వాములవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో దేవాలయాలకు చేరుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయ ఆవరణంలో భజనపాటలతో అలరించారు. దేవాలయాలను అలంకరించారు. ఆలయ ఆవరణంలో టెంట్లు , చలువపందిళ్లు వేశారు. అనంతరం భక్తులకు పానకం, బెల్లం పంచిపెట్టారు.


కనిగిరి: శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు


జమ్ములపాలెంలో ప్రత్యేక అలంకరణలో సీతారాములు


వల్లూరులో విశేష అలంకరణలో వల్లూరమ్మ తల్లి


కె.బిట్రగుంట లో కళ్యాణోత్సవం జరుగుతున్న దృశ్యం


జరుగుమల్లిలో రాములోరి కళ్యాణం


మర్రిపూడి: : రామాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించిన దృశ్యం

# అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా


మాట్లడుతున్న మంత్రి సురేష్


మహిళలతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

కొండపి ( మర్రిపూడి): ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ అన్నారు. కొండపిలో పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి జగనన్న చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి సురేష్ తెలియజేశారు. ముందుగా మండల నాయకులు అభిమానులు మంత్రి సురేష్‌కు ఘన స్వాగతాలు పలికారు. ఆయన మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు అవతలు వాళ్లు గెలుస్తున్నారంటే అది వైఎస్సార్ సీపీలో ఉన్న చిన్న లోపాల వలనే అన్నారు. ఈ సారి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం కరోనా కష్టకాలంలో కూడా నవరత్నాలను అమలు చేశారని కొనియాడారు. ప్రతి పక్షాలు నువ్వు వలస పక్షి అని, చెత్త వని అనరాని మాటలు అంటూనే ఉన్నాయని.. తాను అవేమీ పట్టించుకోనన్నారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విద్యావంతుడు, సౌమ్యుడు, మేధావి అని.. ఇచ్చిన మాట తీర్చేవరకు పట్టువీడని విక్రమార్కుడు వలే ఉంటాడని తెలిపారు. కొండపి మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, కొండపి సొసైటీ అధ్యక్షుడు బొక్కిసం ఉపేంద్ర చౌదరి, మండల నాయకులు బొక్కిసం సుబ్బారావు, ఆరికట్ల హరినారాయణ, కసిరెడ్డి శేఖారెడ్డి, మారెడ్డి వెంకటాద్రి, వైస్ ఎంపీపీలు కొటరాజు, ప్రసాద్, వేముల రమేష్, చింతల వెంకటేశ్వర్లు, బచ్చల కోటేశ్వరరావు(కోటు), ఆళ్ల శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కట్టుబడిపాలెం గోవింద్, వెన్నూరు సుధాకర్, మధు, రాయుడు, తదితర నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై సమాచారం ఇవ్వాలి

టంగుటూరు: అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఫైర్ స్టేషన్‌కి సమాచారం అందించాలని అగ్నిమాపక అధికారి రమణారెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నిప్పుతో చెలగాటం ఆడద్దని ఎక్కడ పడితే అక్కడ మంటలు వేయకూడదని సూచించారు. వంట గ్యాస్, అజాగ్రత్తగా పొగ తాగడం, విద్యుత్,అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలు గురించి మహిళలకు ప్రదర్శన పూర్వకంగా వివరించారు. ఫైర్ సిబ్బందినాగేశ్వరరావు పాల్గొన్నారు.

**అగ్ని ప్రమాదాలతో అప్రమత్తంగా ఉండాలి**

కొండపి (మర్రిపూడి): వేసవి కాలంలో సంభవించే అగ్ని ప్రమాదాలపై కొండపి అగ్నిమాపక సిబ్బంది వాహన దారులకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం అగ్నిమాపక అధికారి సీహెచ్ వెంకటరావు స్థానిక ఐఓసీఎల్ పెట్రోల్ బంకు వద్ద సిబ్బందితో కలిసి వాహన దారులకు అవగాహన కల్పించారు.


టంగుటూరులో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి రమణా రెడ్డి, ఫైర్ సిబ్బంది

## నిబంధనలు పాటించాలి

కనిగిరి రూరల్: సాధారణ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ పి.జాన్ ఇర్విన్ తెలిపారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు ఎన్నికల నియమావళి హద్దులు దాటి ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా నియోజకవర్గంలో సభలు, సమావేశాలు, ఊరేగింపులు, మేళ తాళాలు, బాణసంచాలు, కాల్చుట చేయరాదన్నారు. అటువంటి వాటికి కచ్చితంగా అనుమతి పొందాలని, లేని యెడల చట్ట ప్రకారం రాజకీయ పార్టీల నాయకులపై, ప్రతినిధులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఓటర్ల ప్రలోభ పెట్టుట, కానుకలు అందచేయుట, వస్తువులను పంపిణీ చేయుట నిషేధించామన్నారు.

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ


మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి కుమార్

కొండపి (మర్రిపూడి): నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం అవుతుందని రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 25వ తేదీ వరకు కొండపి తహసీల్దారు కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఆఫీసులో నామినేషన్లు తీసుకుంటామని తెలిపారు. నామినేషన్లకు సంబంధించిన వివరాలు ఫాంలు హెల్ప్ డెస్కులో అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు క్రైం ఎస్పీ శ్రీధర్ పర్యవేక్షిస్తారని తెలిపారు.

## బుర్రా గెలుపుతోనే కందుకూరు అభివృద్ధి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బుర్రా లక్ష్మి

కందుకూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు నుంచి పోటీ చేస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్‌ను గెలిపించడం ద్వారా కందుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో నడిపించాలని బుర్రా లక్ష్మి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని కేసరిగుంట కాలనీలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలంటూ అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన భర్త మధుసూదన్ యాదవ్‌ను, నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, సచివాలయ కన్వీనర్లు షేక్ బాబ్‌జాన్, వి. శేఖర్, నాయకులు చింతలపూడి మోహన్‌రావు, తిరుపతిరెడ్డి, పాల రఘు, సునీల్, మల్లిఖార్జున, గణేశం గంగిరెడ్డి, జాజుల కోటేశ్వరరావు, రేణమాల అయ్యన్న, తానికొండ శ్రీను, రావినూతల రాజు, డీసీహెచ్ మాలకొండయ్య, చీమకుర్తి కృష్ణారెడ్డి, షేక్ అల్లాభక్షు, నగళ్ల నారయ్య, మస్తాన్‌వలి, హమీద్, రవీంద్ర, రమేష్, మహిళా నాయకురాలు షేక్ కరిమున్నీషా, ప్రసన్నకుమారి, డి. ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చాలన్న పార్టీలకు బుద్ధి చెబుదాం


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సింగరాయకొండ(మర్రిపూడి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్రపన్నుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అతనితో జత కట్టిన టీడీపీ, జనసేన కూటమి పార్టీలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం మాట్లాడుతూ కాంగ్రెస్, టీడీపీలు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాయని విమర్శించారు. ఈ ఎన్నికల్లో విద్యా వంతుడు వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వెంగళరావు రూపొందించిన సామాజిక న్యాయం జగనన్నకే సాధ్యం కరపత్రాన్ని ఆవిష్కరించారు.